Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 147 | Friday : 23.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :147 | శుక్రవారం : 23.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774





# రగులుతున్న రాజకీయం

కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారుతోంది

ఈ నోటీసులతో తెలంగాణలో రాజకీయం మరింత వేడెక్కింది.

బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది

దీనిపై కాంగ్రెస్ కూడా ఘాటుగా స్పందిస్తోంది

అసలు వచ్చే ఎన్నికల్లో పొత్తు పెట్టుకునేదే బీఆర్ఎస్, బీజేపీ అంటూ ఘాటు వ్యాఖ్యలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారుతోంది. ఈ నోటీసులతో తెలంగాణలో రాజకీయం మరింత వేడెక్కింది. నోటీసులపై బీఆర్ఎస్ మండిపడుతోంది. బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దీనిపై కాంగ్రెస్ కూడా ఘాటుగా స్పందిస్తోంది. అసలు వచ్చే ఎన్నికల్లో పొత్తు పెట్టుకునేదే బీఆర్ఎస్, బీజేపీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తోంది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర కూడా జరుగుతోందని ఆరోపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విచారణ చేస్తున్న పీసీ ఘోష్ కమిటీ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల - మిగతా3లో



## మావోయిస్టు కొత్త దళపతి ఎవరు?

- ప్రస్తుత దళం చుక్కానీ వంటి నాయకుడిని కోల్పోవడంతో.. ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే
- ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి
- వీటిలో తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ సోను పేర్లు తెరపైకి వచ్చాయి.

# బేతాల కథలతో అరెస్టులు

## ఏపీ లిక్కర్ స్కామ్‌పై మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు..!

- 2019-24 మధ్య మద్యం స్కాం జరగకపోయినా జరిగినట్లు బేతాళ కుట్రలు చేస్తున్నారు
- ప్రలోభాలకు లొంగిపోయిన వ్యక్తులు ఇచ్చిన వాంగ్మూలానికి ఏమి విలువ ఉంటుంది
- మద్యం షాపులను ప్రభుత్వం నిర్వహిస్తే లంచాలు ఇస్తారా? ప్రైవేట్ వ్యతిరేకిస్తే లంచాలు ఇస్తారా? ఆలోచించండి
- బాబు మోసాలు అరాచకలను నిలదీస్తూ జూన్ 4న వెన్నుపోటు దినంగా నిర్వహిస్తాం : వైస్ జగన్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి:**

ఏపీ సీఎం చంద్రబాబుపై మరోసారి భగ్గుమన్నారు మాజీ సీఎం ఏపీ సీఎం చంద్రబాబుపై మరోసారి భగ్గుమన్నారు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి. వ్యక్తులను మేనేజ్ చేస్తూ.. తనపై తిప్పుకుంటున్నారన్నారు. ఈ క్రమంలోనే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి.. చంద్రబాబుకు లొంగిపోయారన్నారు. కూటమికి మేలు చేసేందుకే విజయసాయి రెడ్డి ఎంపీ పదవికి రాజీనామా చేశారని జగన్ గుర్తుచేశారు. ప్రలోభాలకు లోనై విజయసాయి పదవిని అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. అలాగే లిక్కర్ స్కామ్ పేరుతో వైసీపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అక్రమ అరెస్టులతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగారని జగన్ మండిపడ్డారు. గురువారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్.. మద్యం షాపులను ప్రభుత్వం నిర్వహిస్తేలంచాలు ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. ఏపీలో రకరకాల బ్రాండ్ల మద్యం అమ్ముతున్నారని, ఆ పేర్లు గతంలో ఎప్పుడూ వినలేదంటూ కొన్ని పేపర్లు చూపించారని జగన్ విమర్శించారు. బేతాళ కథలతో - మిగతా3లో



## ఢిల్లీకి చేరుకున్న సిఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. శుక్రవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. కేంద్ర రక్షణ, ఆర్థిక, జలశక్తి, ఎలక్ట్రానిక్స్- ఐటి శాఖలతో పాటు పలువురు ఇతర మంత్రులను కలిసి రాష్ట్ర అవసరాలను వివరిస్తారని సిఎం కార్యాలయ వర్గాలు తెలిపాయి. కేంద్ర హెూం మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల్లో నూతన క్రిమినల్ చట్టాల అమలుపై జరగనున్న కీలక సమావేశంలోనూ, శనివారం జరగనున్న నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరవు తారు. అంతకుముందు బెంగళూరులోని కెంపెగౌడ విమానాశ్రయంలో కొత్తగా అభివద్ధి చేసిన టెర్మినల్-2ను సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా విమానాశ్రయం లోని సౌకర్యాలను అధికారులు సీఎంకు వివరించారు.



## అణచివేతకు గురైన చోటే పోరాడాలి

- విద్యార్థులు అన్నింటా ప్రాతినిధ్యం, సమానత్వం, విద్యాపరమైన న్యాయం వంటి పలు అంశాలపై దృష్టి సారించాలని
- జాతీయ విద్యా విధానం కింద నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో కూడా అసమానతలు ఉన్నాయి
- విద్యాపరంగా తమకు సరైన వసతులు కల్పించడం లేదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ:**

మద్యం కుంభకోణం వ్యవహారంలో మాజీ సీఎం జగన్‌పై వైఎస్ షర్మిలా రెడ్డి సెటైర్లు వేశారు. లిక్కర్ మాఫియా థ్రిల్లర్ సిరీస్‌తో వైసీపీకి భయం పట్టుకుందన్నారు. జగన్ ఒక మాజీ ముఖ్యమంత్రి అని.. అయితే, ఆయన ఆ హెూదా మరిచి మాట్లాడుతున్నారని షర్మిలా విమర్శించారు.

**మరిచిపోలేదు**

గతంలో జగన్ పోలీసులను బట్టలు ఊడదీస్తా అన్నారని అయితే, అలా మాట్లాడటం ఏ మాత్రం బాగోలేదని షర్మిల కామెంట్స్ చేశారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు పోలీసులను ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసన్నారు. ఆ విషయంపై ఇప్పటి డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణం రాజు, కాదంబరి జిత్వానీ కూడా మరిచి పోలేదని పేర్కొన్నారు.

**డిమాండ్ చేయండి..**

'లిక్కర్ అవినీతిలో మీ తప్పు లేకుంటే అసెంబ్లీకి వెళ్ళి మాట్లాడండి.. లిక్కర్ స్కాంలో అవినీతి లేదు అనుకుంటే అసెంబ్లీ సాక్షిగా విచారణ వేయమని డిమాండ్ చేయండి.. ACB లేదా CBIతో విచారణ కోరండి' అంటూ జగన్‌కు షర్మిలా సూచించారు. మీ హయంలో డిజిటల్ పేమెంట్ ఎందుకు చేయలేదో చెప్పాలని, అలాగే దమ్ముంటే విచారణ కోరాలని సవాల్ చేశారు.



# మాస్ ఛాలెంజ్..

## పీఈఎస్ వైద్య కళాశాలలో రాష్ట్ర స్థాయి పరిశోధన పద్ధతులపై వర్క్‌షాప్ 2025 ప్రారంభం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 22:** పీఈఎస్ వైద్య కళాశాల (పిఇఎస్ ఐఎంఎస్ఆర్), కుప్పంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పరి శోధన పద్ధతులపై వర్క్ షాప్ 2025 నేడు ఘనంగా ప్రారంభ మైంది. ఈ కార్య క్రమప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అతి థులుగా డా. హెచ్. ఆర్. కృష్ణరావు, డీన్, ప్రిన్సిపల్,పిఇ ఎస్ఐఎంఎస్ ఆర్బీ డా. ఎన్. రాజా రమేష్, ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి పరిశీలకుడుబీ డా. చిత్రా నాగరాజ్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగ అధిపతి, డా. ప్రవీణ్ కుమార్ బిఎ, రీసెర్చ్ అండ్ ఇన్నో వేషన్ సెల్ నోడల్ అధికారి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. హెచ్. ఆర్. కృష్ణ రావు మాట్లాడుతూ వైద్య శాస్త్ర అభివృద్ధిలో పరిశోధనకు ఉన్న ప్రాముఖ్యతను ప్రస్తా విస్తూ, ఆరోగ్య పరిరక్షణలో మెరుగైన ఫలితాలను సాధిం చడానికి పరిశోధన ఒక కీలక సాధనమని పేర్కొన్నారు. పాల్గొనేవారు పరిశోధనా నైపుణ్యాలను అభి వృద్ధి చేసుకోవడానికి ఈ వర్క్‌షాప్‌ను పూర్తిగా ఉపయోగించు కోవాలని ఆయన సూచించారు. ఈ వర్క్‌షాప్ 22 మే నుండి 25 మే 2025 వరకు నిర్వహిం చబడుతోంది. ఇందులో వైద్య అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, యువపరిశో ధకుల కోసం వివిధ శిక్షణ సెషన్లు,వర్క్ షాప్‌లు, నిపుణుల పరస్పర చర్చలు నిర్వహించబడను న్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల ఉన్న వైద్య కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇది శాస్త్రీ య సహకారం,విద్యా అభివృద్ధి శాస్త్రీయ వైద్య పరిశోధనలో సామర్థ్య పెంపునకు మద్దతుఇచ్చే వేదికగా నిలుస్తోంది. ఇది నవోద్యమానికి అనుగుణంగా, జాతీ యలక్ష్యాల దిశగా పిఇఎస్ ఐ ఎం ఎస్ ఆర్ తాలూకు విద్యా మెరుగుదల, పరిశోధనలో నిబద్ధతను సూచిస్తుంది.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన తిరుపతి ఎల్బీనగర్ కు చెందిన అరవ కీర్తన ఆలైవ్.

**తిరుపతి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 22:**
హలెల్ మ్యూజిక్ స్కూల్ ఫౌండర్ ఆగష్టిన్ ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 1న నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో దాదాపు 18 దేశములలో నుండి 1500 మంది విద్యార్థులు పాల్గొని ఒక గంట పాటు కీబోర్డ్ ప్లే చేయడం జరిగినది. అందులో తిరుపతి జిల్లా ఎల్బీనగర్‌కు చెంది న విజయబాబు శైలజ కుమార్తె 6వ తరగతి చదువుతున్న అరవ కీర్తన ఆలివ్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించినది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన తిరుపతి ఎల్బీనగర్‌కు చెందిన అరవ కీర్తన ఆలైవ్. హలెల్ మ్యూజిక్ స్కూల్ ఫౌండర్ ఆగష్టిన్ ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 1న నిర్వహిం చిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో దాదాపు 18 దేశములలో నుండి 1500 మంది విద్యార్థులు పాల్గొని ఒక గంట పాటు కీబోర్డ్ ప్లే చేయడం జరిగినది. అందులో తిరుపతి జిల్లా ఎల్బీనగర్ కు చెందిన విజయబాబు శైలజ కుమార్తె 6వ తరగతి చదువుతున్న అరవ కీర్తన ఆలివ్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించినది.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**వి కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 22:**
హనుమాన్ జయంతి సందర్భంగా వి కోట పట్టణంలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించి పత్తి అలంకరణ భక్తులను విశేషంగా ఆక ట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమి టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పండుగలా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

## జన్మదిన వేడుకలు

### జననాయకుని వెల్లువెత్తిన అభిమానం
### అందరి దారి ఊరందూరు వైపే



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 22:**
శ్రీకాళహస్తిఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగా యి. టీడీపీశ్రేణులు అంబరాన్ని అంటేలా వేడుకలను నిర్వహించారు. గురువారం ఉదయం 5.30గంటలకే ఉరందరూ గ్రామం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కిక్కిరి సిపో యింది. పండుగ వాతావరణం నెల కొంది. పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేశారు. ఎమ్మె ల్యే స్వగ్రామమైన ఊరందూరులో పండుగ వాతావరణం నెలకొంది. గుడిమల్లం పరశురమేశ్వ రాలయ వేదపండి తులు,తొండమనాడు శ్రీప్రసన్న వెంకటే శ్వర స్వామి ఆలయ వేదపం డితులు, పలు ఆలయాల వేదపండితులు కమిటీ సభ్యులు ఊరందూరులోఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇక భాగంగా టీడీపీ కార్యా లయంలో నాయకులు కేక్‌కట్ చేసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ పట్టణా పట్టణధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుదీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరేక్‌కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. టీడీఎ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో బొజ్జల సుధీర్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. పేదలకు అన్నదానం చేశారు. పట్టణంలోని పలు ప్రాంతా ల్లో టీడీపీ నాయకులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్గిల్ సెంటర్, ఆర్టీసీ బస్టాండు, బహదూ రుపేట, తెట్టు, ఆలయం వద్ద తదితర ప్రాంతాల్లో కేక్ కట్ చేసి పేదలకు అన్న దానం చేశారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్, పండ్లు పంచిపె ట్టారు. ఊరం దూరులో ముస్లిం మత్త పెద్దలు, క్రైస్తవ మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం వద్ద టీడీపీ నాయకులు టెంకాయ లను కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్త లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 22:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వారి సతీమణి బొజ్జల రిషితారెడ్డి విచ్చేశారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కుటుంబ సమేతంగా విచ్చేశారు. విచ్చేశారు వారిని డిప్యూటీ ఈవోఎన్ఆర్ కృష్ణా రెడ్డి దక్షిణ గాలిగోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శ నం ఏర్పాటు చేశారు. మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శేషవస్త్రంతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఆలయ అధికారులు పండితులు. అనంతరం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి వేదపండితులచే ఆశీర్వ దించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూ టీవో ఎన్. ఆర్. కృష్ణారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు, పార్టీ నాయకులు, దేవస్థానం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సింధూ రాజపురంలో

## హనుమాన్ జయంతి వేడుకలు

### భక్తితో కొలిస్తే కొంగుబంగారం వరాలు ఇచ్చే దేవుడు హనుమాన్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 22:**
భక్తితో కొలిస్తే కొంగుబంగారం ఇచ్చే వరాల దేవుడు హనుమాన్ అని శ్రీఅభయ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ బాలాజీ నాయుడు అన్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఎస్ ఆర్ పురం మండలం సింధూ రాజపురం గ్రామంలో శ్రీఅభయ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే ఆలయం ఆవరణం లో హనుమాన్ భక్తి పాటలు పాడారు అలాగే ఆలయం వద్ద కోలాటాలు భజనలు నిర్వహిం చారు. అలాగే భక్తులందరికీపురుషోత్తం సోము అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనన్య కాన్స్టక్షన్ అధినేత గంగాధరం, బోడపాటి లోకనాథ నాయుడు, గొల్లపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు రమేష్ నాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు బ్రహ్మయ్య ఉమాపతి చంద్ర శేఖర్ ఆంజనేయులు నాయుడు చుట్టుపక్కల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను కలసిన మాదిరాజు సోదరులు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 22:**



రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ను చౌడేపల్లి మండలానికి చెందిన మాది రాజు సోదరులు కలిశారు. గురువారం ఆయన నివాసంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మాదిరాజు వెంకటరమణ రాజు ఆయన సోదరుడు పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ మాదిరాజు కృష్ణం రాజులు, మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి నారాయణను సత్కరించారు.

## తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు ఏకగ్రీవ ఎంపిక





**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే22:**
చౌడేపల్లి మండలం పెద్ద కొండా మరి వెంగళపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. పెద్ద కొండా మరిగ్రామ కమిటీ అధ్యక్షుడిగా సుభాన్ సాహెబ్ అదేవిధంగా వెంగళపల్లికి ఆనంద లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఇద్దరికీ ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది వారి రూరల్ ప్రసంగిస్తూ తమ మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా బాబు మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల రామచంద్ర, పూల చంద్రమౌళి, ముని,వెంకటరమణ,కుమార్ రెడ్డి, బాలిరెడ్డి ,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్ మే22:**
హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని పలుచోట్ల దేవాలయా ల్లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. మండలం లోని రాజనాల బండ పై గల ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో టీటీడీ ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి, చౌడేపల్లి బస్టాండ్లో గల కమల ఆంజనే యస్వామి ఆలయంలో ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకుడు వేద పండి తులు వశిష్టాచార్యులు సత్య నారా యణ శర్మల ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకము ఆకుపూజ విశేషా లు అలంకరణ నిర్వహించారు. అదేవి ధంగా మండలంలోని ప్రతి గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వినాయక సేవా సంఘం సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## పెద్ద బాలశిక్ష బహుళ ప్రయోజనకరమైనది

### డా. యం. ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 22:**
శ్రీకాళహస్తి ఆధునిక పోటీ ప్రపంచంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే ప్రాథమిక స్థాయిలోనే భాషా, భాషేతర అంశాల పట్ల ప్రావీణ్యత కలిగి ఉండటం చాలా ముఖ్యమని, ఇందుకు పెద్ద బాలశిక్ష బహుళ ప్రయోజనకరమైనది అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని గురువారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు ఆధ్వర్యంలో స్థానిక జయరాం రావు వీధిలోని స్వర్గీయ బొల్లేని రంగయ్య నాయుడు ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాలను పంపిణీ చేశారు. ఆధునిక పోటీ ప్రపంచంలో అన్ని రంగాల లో ప్రావీణ్యం సంపాదించాలన్న తెలుగు వారు, తమ మాతృభాష అయిన తెలుగు ను అభ్యసించాల్సిన ఆవశ్యకతను తెలుసుకోవాలని, ఈ విషయమై విద్యార్థినీ విద్యార్థులకు అవగా హన కల్పించి, ప్రాథ మిక పాఠశాల స్థాయిలో తగిన విజ్ఞానం సంపాదించేందుకు అవసరమైన పెద్ద బాలశిక్ష పుస్తకాలను సుధీర్ రెడ్డి సూచనల మేరకు స్వర్గీయ బొల్లేని రంగ య్య నాయుడు పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందిస్తున్నట్లు ఉమేష్ తెలిపారు. ప్రతీ విద్యార్థి తనప్రజ్ఞా పాటవాలు మెరుగుపరచుకోవాలని ఆశిస్తూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు తమకు పెద్ద బాలశిక్ష అందించినందుకు విద్యార్థులు కృతజ్ఞ తలు తెలుపుతూ, సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేశారని ఉమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డా. జి. దశరథాచారి, మిన్నల్ రవి, గాలి మురళి నాయుడు, డా. యం. ఉమేష్ రావు, షేక్ మహబూబ్ బాషా, మునిరాజా యాదవ్, పేట బాలాజీ రెడ్డి, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, భాస్కర్, సంజాకుల మురళీకృష్ణ, యం. యస్. రెడ్డి, సునీల్, భాస్కర్, రియాజ్, కిరణ్ మరియు విశ్రాంత ఉపాధ్యాయుడు రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్సిపి మండల ప్రధాన కార్యదర్శిగా



## మల్లెల శ్రీనాథ్ రెడ్డి

**పీలేరు, చిత్తూర్ ఎక్స్ ప్రెస్, మే 22:**
అన్నమయ్య జిల్లా పీలేరు మండల వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శిగా మల్లెల శ్రీనాథ్ రెడ్డి నియామకమ య్యారు. ఈ సందర్భంగా శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నానియామకా నికి సహకరించిన, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఎంపీ మిథున్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతల రామచం ద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించిన కష్టపడి పార్టీకి మంచి పేరు తెస్తానని తెలియజేశారు.

### లక్కమనేని మధు ఆధ్వర్యంలో

## ఘనంగా ఎమ్మెల్యే బొజ్జల జన్మదిన వేడుకలు






**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 22:**
శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు లక్కమ నేని మధుబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే స్వగ్రామం ఊరందూరులో లక్కమనేని మధుబాబు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్‌రెడ్డిని బారీ గజమాలతో సత్కరించారు. అనంతరం 46కేజీల భారీకేక్‌ను ఎమ్మెల్యే చేత కట్ చేయించారు. నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి బాద్యతలు స్వీకరించిన తరువాత ముక్కంటి ఆలయం నుండి నియోజకవర్గాన్ని అభివద్ధి పథం లో నడిపిస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ చెంచయ్యనాయుడు, మాజీ కౌన్సిలరు రవీంద్రబాబు, మదన్‌మోహన్‌నాయుడు, ప్రసాద్, మైనార్టీ నాయకులు షాకి రాలి, సాజిద్ అహ్మద్, సాలపాక్షినవీన్, దశరథ, సోము, పవన్, వంశీ, భార్గవ్, కుమార్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హాస్టల్ నిర్మాణానికి భూమి పూజ

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 22:**





కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మహిళా హాస్టల్ నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమం గురువారం ఉదయం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు డా. కంచర్ల శ్రీకాంత్, ఏపిఎస్ఆర్టిసి వైస్ చైర్మన్ డా. పి ఎస్ మునిరత్నం, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డా. సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... ఐదు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో డిగ్రీ కళాశాల కు అవసరమైన మహిళా హాస్టల్, కాంపౌండ్ గోడ, బోర్ వెల్, కంప్యూటర్లు, ఫర్నిచర్, డిజిటల్ తరగతి గదులు, డిజిటల్ లైబ్రరీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ పరికరాలు, క్రీడా సామగ్రి తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారం, ఎడ్యుకేషన్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజ్, కుప్పం మరియు గుడిపల్లి నాయకులు రాజ్ కుమార్, బాబు, రాజు, వెంకటేష్, కళాశాల ప్రిన్సిపల్ డా కే వి. చిదంబరం, సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# బేతాల కథలతో అరెస్టులు : వైఎస్ జగన్

-మొదటిపేజీ తరువాయి



లిక్కర్ కేసులో అరెస్టులు చేస్తున్నారని ఆరోపించిన జగన్, అరెస్టైన నిందితులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి లిక్కర్ కేసుతో ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. మిథున్‌రెడ్డి, రాజ్ కేసిరెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వాసుదేవరెడ్డికి లిక్కర్ పాలసీకి సంబంధం ఏంటని జగన్ నిలదీశారు. రాజ్ కేసిరెడ్డికి కేశినేని చిన్నితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, లిక్కర్ ఫైల్ ఒక్కటైనా సీఎంవోకు వచ్చినట్టు చంద్రబాబు నిరూపించగలరా? అని వైఎస్ జగన్ నిలదీశారు.2014 నుంచి 2019 మధ్య భారీగా మద్యం కుంభకోణం జరిగిందని జగన్ ఆరోపించారు. 2014 నుంచి 19 మధ్య జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో చంద్రబాబు బెయిల్ మీద ఉన్నది నిజం కాదా? అని జగన్ అన్నారు. 2019-2024 మధ్య లిక్కర్ సేల్ తగ్గిందన్న జగన్.. ఒక్క కంపెనీకి లైసెన్స్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. లాభాపేక్ష లేకుండా వైసీపీ సర్కార్ అమ్మకాలు జరిపిందని జగన్ గుర్తు చేశారు. స్కామ్ జరగకపోయినా.. జరిగినట్టు చూపించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. లిక్కర్ కేసులంటూ తప్పుడు ఆరోపణలతో.. వైసీపీ నేతలతో పాటు అధికారులను వేధిస్తున్నారు అని వైఎస్ జగన్ అన్నారు.

**సంక్షేమం గాలికి.. అటకెక్కిన అభివృద్ధి**

ఎన్నికల ముందు సంపద సృష్టిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మోసాలతో నింపేశారని జగన్ విమర్శించారు. "కాగ్ నివేదికను పరిశీలిస్తే అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు, సంక్షేమం ఊసే లేదు. ఈ సంవత్సర కాలంలో పెట్టుబడులు తగ్గాయి, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించింది. రాష్ట్ర ఖజానాకు ఆదాయం రావడం లేదు. అదంతా బాబు అనుకూల గజదొంగల జేబుల్లోకి వెళ్తోంది" అని ఆరోపించారు. తమ హయాంలో కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించామని, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజలకు మంచి పరిపాలన అందించామని అన్నారు.

**అప్పుల కుప్పగా మార్చారు**

చంద్రబాబును 'అప్పుల సమ్రాట్' గా అభివర్ణించిన జగన్.. కేవలం 12 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని ఆర్థికంగా అతలాకుతలం చేశారని ఆరోపించారు. "కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో 13.76 శాతం పెరుగుదల కనిపిస్తే, రాష్ట్ర రెవెన్యూలో కేవలం 3.8 శాతం మాత్రమే వృద్ధి ఉంది. మా ఐదేళ్ల పాలనలో రూ. 3,32,671 కోట్ల అప్పు చేస్తే, చంద్రబాబు కేవలం 12 నెలల్లోనే రూ. 1,37,546 కోట్ల అప్పు చేశారు. మేము ఐదేళ్లలో చేసిన అప్పును చంద్రబాబు ఏడాదిలోనే చేసి చూపించారు. అప్పులు తేవడంలోనూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మీడియాపై ధ్వజం**

కొన్ని మీడియా సంస్థల తీరుపై జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ఈనాడు, టీవీ5, ఆంధ్రజ్యోతి ఒక మాఫియాలా తయారయ్యాయి. సెకీకి సన్మానం అంటూ ఈనాడు నా ఫోటోతో ఒక కథనం ప్రచురించింది. వాస్తవానికి 2021 డిసెంబర్‌లో ఏపీతో సెకీ ఒప్పందం జరిగితే, ఆ తర్వాత రెండేళ్లకు సెకీ ఛైర్మన్ నియామకం జరిగింది. కానీ, ఈనాడు తప్పుడు కథనాలు రాస్తోంది. ఈనాడు పేపర్‌ను టాయిలెట్ పేపర్‌కు ఎక్కువ, టిష్యూ పేపర్‌కు తక్కువగా చూడాలి. 'దున్నపోతు ఈనితే.. దూడను కట్టేసినట్లు' ఉంది ఈనాడు తీరు. మీడియా అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**స్కాములకు అడ్డాగా రాష్ట్రం**

రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, క్వార్ట్జ్, మైనింగ్, సిలికా వంటి అన్ని రంగాల్లో మాఫియాలు రాజ్యమేలుతున్నాయని జగన్ ఆరోపించారు. "మైనింగ్ నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారు. 4 గంటల పీక్ అవర్ కోసమంటూ 24 గంటలకు యూనిట్‌కు రూ.4.60 చొప్పున విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు. మా హయాంలో రూ.2.49కే విద్యుత్ కొన్నాం, రాష్ట్ర ఖర్చు తగ్గించాం. ఇప్పుడు విద్యుత్ కొనుగోలులోనూ పెద్ద స్కామ్ జరిగింది" అని ఆయన వివరించారు. ఉర్సా అనే సంస్థకు బిడ్ లేకుండా రూ.2 వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా కట్టబెట్టారని, అమరావతి పేరుతో దోపిడీ స్కాములకు పరాకాష్టగా నిలిచిందని జగన్ ఆరోపించారు. తాము కూటమి ప్రభుత్వం గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నామని, తమ యుద్ధం చంద్రబాబుతోనే కాకుండా, చెడిపోయిన ఎల్లో మీడియాతో కూడా అని ఆయన వ్యాఖ్యానించారు.

# ఖమ్మంలో దుర్గం చెరువు తరహా కేబుల్ బ్రిడ్జి

**ఖమ్మం,:** హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నదికి ఇరువైపులా 15 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. వీటిపై కాంక్రీట్ స్లాబ్‌లను అమర్చే ప్రక్రియ జరుగుతోంది. వంతెనపై నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి అవసరమైన 128 కాంక్రీట్ సెగ్మెంట్లలో 50 శాతం ఇప్పటికే అమర్చారు.ముఖ్యంగా, నది మధ్యలో నిర్మించాల్సిన రెండు ప్రధాన పిల్లర్లు (ఖ-7, ఖ-8), వీటిపైనే వంతెన తీగల నిర్మాణం ఆధారపడి ఉంటుంది, వాటి కాంక్రీట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రత్యేకమైన కేబుల్ బ్రిడ్జి నమూనా నది మధ్యలో ఎక్కువ పిల్లర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఈ రెండు పిల్లర్ల నుండి అమర్చే బలమైన కేబుల్ బ్రిడ్జి పూర్తి భారాన్ని మోస్తాయి. బ్రిడ్జి 21 మీటర్ల వెడల్పుతో, మధ్యలో డివైడర్‌తో పాటు నాలుగు వరుసల రహదారిని, ఇరువైపులా ఫుట్‌పాత్‌లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం పాత వంతెనపై రాకపోకలు నిలిపేశారు. అప్రోచ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ తీగల వంతెన పూర్తయితే ఖమ్మం నగరం ఒక కొత్త పర్యాటక ప్రాంతంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు.

# హడావిడిగా నోటీసులు ఎందుకు

**హైదరాబాద్ :** తెలంగాణ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా మారుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముగ్గురు నేతల టార్గెట్‌గా కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ ముగ్గురు విషయంలో కీలక అస్త్రం లభించడంతో..ప్రయోగించేందుకు రంగం సిద్ధమైందన్న టాక్ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిగ్గా మారింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ టార్గెట్‌గా ఉచ్చు బిగించేందుకు రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందట.భాగంగానే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్‌లను విచారణకు పిలవాలని సర్కార్ నిర్ణయించిందట. అందుకే ఆఘమేఘాల మీద జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ విచారణకు హాజరుకావాలంటూ ఈ ముగ్గురికి విడి విడిగా నోటీసులు జారీ చేసిందట. ఇంత హడావుడిగా నోటీసులు ఎందుకు జారీచేసింది..? దాని వెనుక అసలేం జరిగిందన్న దానిపై ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతోంది.కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం గతేడాది మార్చిలో జస్టిస్ పినాకిని చంద్రఘోష్ ఆధ్వర్యంలో కమిషన్‌ను నియమించింది. 3 నెలల్లో విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని కమిషన్ కు ప్రభుత్వం గడువు విధించింది. కానీ నేటికీ విచారణ పూర్తికాకపోవడంతో ఇప్పటివరకు ఐదుసార్లు గడువు పెంచింది. విచారణలో భాగంగా కమిషన్ క్షేత్రస్థాయిలో ఫీల్డ్ విజిట్ చేయడంతో పాటు ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామ్యమైన అధికారులందరిని పిలిచి బహిరంగ విచారణ చేసింది.అలాగే ప్రజల నుంచి కూడా సమాచారం సేకరించింది. చివరకు ఐఏఎస్‌లను సైతం బహిరంగ విచారణ చేసింది. ప్రాజెక్టు విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ..ఎన్‌డీఎస్‌ఏ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విచారణ జరిపిన విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ సైతం నివేదికలు ఇచ్చాయి. వీటన్నింటి ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ నివేదికను సైతం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరుతో కమిషన్ గడువు ముగియనుండటంతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమైంది. కానీ ఇంతలో ఆల్ ఆఫ్ సడెన్‌గా ప్రభుత్వం మరో రెండు నెలల గడువు పెంచుతూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.కమిషన్ గడువు మరోసారి పెంచడంతో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. పొలిటికల్ లీడర్లను విచారించాలన్న ఆలోచనలో భాగంగానే గడువు పెంచారనే చర్చ నడుస్తోంది. కమిషన్ విచారణలో భాగంగా ఐఏఎస్‌లు..పూర్తిగా గత ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే పనిచేశామని వివరణ ఇచ్చారు. దీంతో అప్పట్లోనే పొలిటికల్ లీడర్లను కూడా విచారణకు పిలవాలని కమిషన్ భావించింది. కానీ లీగల్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కమిషన్ ఆ ఆలోచనను విరమించుకుంది.ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్



ఎన్ఫోర్స్‌మెంట్ నివేదికలతో పాటు ఇంజనీర్లు, ఐఏఎస్‌లు ఇచ్చిన వివరణల ఆధారంగా రిపోర్ట్ ఇవ్వాలని భావించింది. కానీ తాజాగా తన ఆలోచనను మార్చుకున్న కమిషన్..పొలిటికల్ లీడర్లను సైతం విచారణకు పిలవాలని డిసైడ్ అయిందట. అందుకే ప్రాజెక్టు నిర్మాణంలో భాగ స్వామ్యమైన ఈ ముగ్గురిని విచారణ చేయకపోతే.. అసంపూర్తిగా ఉంటుందనే ఆలోచనతో ఓ నిర్ణయానికి వచ్చిన కమిషన్ తాజాగా కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్లకు నోటీసులు జారీ చేసింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల విచారణకు హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొంది కమిషన్.మొత్తంమీద ప్రతిపక్షానికి చెందిన ముగ్గురు కీలక నేతలు కేసీఆర్, హరీష్‌రావు, ఈటెల రాజేందర్‌లను విచారణ చేసేందుకు కాళేశ్వరం కమిషన్ సిద్ధం కావడంతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కినట్లు అయింది. విచారణకు రావాలని కమిషన్ అయితే ముగ్గురు నేతలకు నోటీసులైతే జారీచేసింది. కానీ ఆ ముగ్గురు నేతలు అసలు కమిషన్ ముందు విచారణకు హాజరవుతారా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారే అవకాశం ఉంది. ఒకవేళ ముగ్గురు నేతలు గనుక కమిషన్ ముందు విచారణకు హాజరైతే..తెలంగాణ పాలిటిక్స్ మరోసారి హాట్ హాట్‌గా మారనున్నాయి. మునుముందు ఈ వ్యవహారం ఎటువైపుకు దారితీస్తుందనేది చూడాల్సి ఉంది

## రగులుతున్న తెలంగాణ రాజకీయం

-మొదటిపేజీ తరువాయి

రాజేంద్ర, హరీష్‌రావుకు నోటీసులు జారీ చేసింది. ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలపై సమాధానం చెప్పాలని పేర్కొంది. ఇదే ఇప్పుడు తెలంగాణలో రాజకీయ రచ్చకు కారణమైంది. దీనిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. నోటీసు వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నేతలంతా ప్రెస్‌మీట్లు పెట్టి ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాదని, ఇచ్చిన హామీల నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు ఈ కుటిలయత్నం చేస్తున్నారని అన్నారు. దీన్నిపై కచ్చితంగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో రేవంత్ సర్కారు 20 నుంచి 30 వరకు కమీషన్లు లేనిదే ఏ పని చేయడం లేదని కేటీఆర్ అన్నారు. తమ ప్రభుత్వంలో లంచాలు లేనిదే ఏ పని కావడం లేదని మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా అంగీకరిస్తున్నారని అన్నారు. ఇవీ, పథకాలపై ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడి నుంచి డైవర్ట్ చేయడానికే కాళేశ్వరం కమిషన్ నోటీసులు డ్రామా తెరపైకి తెచ్చారని అన్నారు. ఇదో చిల్లర ప్రయత్నమని అన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీస్తూనే ఉంటారని అన్నారు. ఈ నోటీసులపై మాజీ మంత్రి ఈటల రాజేంద్ర మాట్లాడుతూ ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తి లేదన్నారు. నోటీసులు అందితే కచ్చితంగా కమిషన్‌కు సహకరిస్తామని ఓ ఛానల్‌తో మాట్లాడుతూ అన్నారు. చట్టాలపై తమకు గౌరవం ఉందని చెప్పుకొచ్చారు. ఇలాంటి చిల్లర ప్రయత్నాలతో తనను భయపెట్టలేరని అభిప్రాయపడ్డారు. అప్పట్లో ఆ శాఖ కార్యదర్శిగా ఉన్న వ్యక్తే ఇప్పుడు సీఎస్‌గా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలకు పాలనపై పట్టు లేదని అందుకే చిల్లర ప్రయత్నాలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం విషయంలో నోటీసులు ఇచ్చినందున ప్రభుత్వం బీజేపీ, బీఆర్ఎస్ కక్ష పెంచుకున్నారని ఆరోపించారు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి. అందుకే తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టానికి లోబడే అందరికీ నోటీసులు ఇచ్చారని ఈ విషయాన్ని మర్చిపోయి ప్రభుత్వంపై కక్షసాధింపులకు దిగబోతున్నారని కామెంట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కూటమిగా పోటీ చేయబోతున్నాయని అన్నారు. ప్రజాప్రభుత్వ రాకుండా గట్టి ప్రయత్నాలు జరుగుతున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. అసలు కేసీఆర్‌తోపాటు మాజీ మంత్రులకు ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికతో ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు మల్లు రవి. ఇస్తే సమాధానం చెప్పాలని ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. ఇదేం ఈ దేశంలో కొత్తకాదని వివరించారు. ఇప్పుడు కూడా తప్పు చేయలేదని కమిషన్ ముందుకెళ్లి నిరూపించుకోవాలని సూచించారు. విచారణకు సహకరించి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలపై జూన్ ఐదో తేదీ విచారణకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఆరో తేదీని హరీష్‌రావును పిలిచింది. ఏడో తేదీన ఈటలకు టైం ఇచ్చింది. ఈ నోటీసుల సంగతి వెలుగు చూసిన వెంటనే కేసీఆర్, హరీష్‌రావు సమావేశమై చర్చించారు. ఈ కమిషన్ ఎదట హాజరవుతారా లేదా అనేది ఆసక్తిగా మారింది.

## 'సీఎం రేవంత్ పనైపోయింది.. అదొక లొట్టపీసు కేసు'

-మొదటిపేజీ తరువాయి

జూపల్లి కృష్ణారావు ఫొటోలు ఉన్నాయి. వీరిలో ఎవరు మిస్ వరల్డో అర్థం కావడం లేదు. కమిషన్లు దండుకోవడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది.కేసీఆర్ వరంగల్‌కు కదలగానే ఈ ప్రభుత్వానికి భయం పట్టుకుంది. అందుకే కమిషన్ నోటీసుల పేరుతో డైవర్ట్ పాలిటిక్స్ చేసేందుకు సిద్ధమయ్యారు.కాళేశ్వరం ప్రాజెక్టు గురించి నిజం నిలకడగా తెలుస్తుంది.ఏ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనైపోయింది. లొట్టపిసు కేసులతో ఏం కాదు. కోటిమంది మహిళలను కోటీశ్వరలను చేస్తామని అంటున్నారు. అవి అలవికాని హామీలు. ప్రతిపక్షంలో ఉంటూ రేవంత్ నిద్ర పట్టకుండా చేస్తున్నాం. ఇచ్చిన హామీల్ని అమలు చేయాలని నిలదీస్తున్నాం' అని అన్నారు. జూన్ ,జూలైలో బీఆర్ఎస్ నూతన మెంబర్షిప్ ప్రారంభమవుతుంది. ఆ తరువాత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి. పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా చేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశా నిర్ధేశం చేశారు.

## ఎమ్మెల్యే బొజ్జల జన్మదినం సందర్భంగా

**టిడిపి యువ నేత నాగమల్లి దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో**

# వెయ్యిమందికి అన్నదానం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 22:**

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని టీడీపీ యువనాయకుడు, మాజీకౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వెంకటగిరి బస్టాండు వద్ద సుమారు వెయ్యిమందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి, కుమార్తె హాజరయ్యారు. వారి చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఇలాంటి జన్మనది వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తండ్రి మాజీ మంత్రి కీర్తిశేషులు బొజ్జల గోపాలకష్ణారెడ్డి బాటలోనే నియోజకవర్గాన్ని అభివద్ధిపథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా ఇస్తున్నారన్నారు. బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ప్రజల నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, మల్లీశ్వరమ్మ, వంకాయల సిద్ధులయ్య, వినయ్, టీడీపీ నాయకులు, మహిళా నేతలు, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి జయంతి





**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 22:** పులిచెర్ల మండలం దేవళంపేటలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర పాలకులుగా ఉండి భక్తులను కాపాడే దైవం శ్రీ అభయ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి, శ్రీ అభయ ఆంజనేయ స్వామికి వైభవంగా అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి ఆకుమాలతో పూజలు నిర్వహించి హనుమంత్ హోమము, శ్రీరామ హోమం, విశేష హోమ కార్యక్రమలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చ కులు అనంత కుమా రాచార్యులు, దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమంలు నిర్వహించారు. ఉభయ దారులుగా కొంగర వారి పల్లె వాస్తవ్యులు బెంగళూరు బిల్డర్స్ ఎన్.సి.ఎన్ సురేంద్ర నాయుడు వారి కుటుంబ సభ్యులు స్వామివారికి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 22:**
అన్నమయ్యజిల్లా పీలేరు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక ఎర్రమరెడ్డి గుట్టలో శ్రీఅభయాం జనేయ స్వామి ఆలయంలో విశేషంగా పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం వడపూజ ఆకుపూజ హోమం నిర్వహించారు.సాయంత్రం స్వామివారి ఊరేగింపు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి రత్నశేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఏటి సుజాత పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించారు.

### మహాభారత యజ్ఞంలో
## కీలకమైన ఘట్టం అర్జున తపస్మాన్





**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే22:** పులిచెర్ల మండలం మంగళంపేటలో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా గురువారం అర్జున్ తపస్మాన్ కార్యక్రమాన్నిఅత్యంత ఘనంగా నిర్వహించారు. మహాభారత యజ్ఞంలో అర్జున్ తపస్మాన్ ఘట్టం కీలకమైనది. నాటక పాత్రధారులు అర్జున్ తపస్మాన్ ఘట్టాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించి ప్రేక్షకులకు కనువిందు చేశారు.అర్జున్ తపస్మాన్ తిలకించడానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. అర్జున తపస్మాన్ ఉభయదారులు అనంత ఎంటర్ప్రైజెస్ చెంది న రమణ జ్యోతి దంపతులు వ్యవహరించారు. ద్రౌపతి అమ్మవారి ఆలయ అర్చకులు నాగ సుందర శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, వేణుగోపాల్, సురేష్, భాస్కర్, రాయల్ మోహన్, ప్రభాకర్, నాగేంద్రప్రసాద్, రామ్మూర్తి సుబ్రహ్మణ్యం, సుధాకర్, రమణ, రామచంద్రయ్య, ఆదిత్య, మురళీ, చలపతి, అర్జున, ప్రసన్న,మణి తదితరులు పాల్గొన్నారు.

### పద్మభూషణ్ డాక్టర్. మెగాస్టార్ చిరంజీవి
## సీనియర్ అభిమానులకు సన్మానం





**వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 22:**
అఖిలభారత మెగాస్టార్ చిరంజీవి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు స్వామి నాయుడు ఆదేశాల మేరకు. వరదయ్యపాలెంలో సత్యవేడు నియోజకవర్గ మెగాస్టార్ చిరంజీవి యూత్ అధ్యక్షులు తడ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమానులకు ఘనంగా సన్మాన కార్యక్రమం.సన్మాన కార్యక్రమం తర్వాత సీనియర్ అభిమానులు మాట్లాడుతూ.తమ ప్రియతమ అభిమాన నాయకుడు పద్మ భూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి ఆయన తెరపై నటనకే కాకుండా ఆయన వ్యక్తిగత జీవితంలో ఆయన వ్యక్తిత్వానికి, ఆయన సేవ హృదయానికి, వీరాభిమానులం మనీ, విమర్శకులు సైతం వేలెత్తి చూపలేని గుణం తమ అభిమాన నటుడు కి మాత్రమే సొంతమని, ఆయన జీవితంలో ఆయన నడుచుకున్న తీరు ఆయన గుణగణాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు ఆయన 100 సంవత్సరాలు చల్లగా ఉండాలని ఆయన అభిమానులకే కాకుండా రెండు రాష్ట్రాల్లోని పేదలకు సేవలు అందించాలని కోరుకున్నట్లు సీనియర్ అభిమాన తెలిపారు. ఈ కార్యక్రమంలో. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ నిర్మల్ కుమార్, భారత్ గ్యాస్ అధినేత వెంకటేశ్వర్లు, వేలూరు, చిరంజీవి, పసుపులేటి విజయ్ కుమార్, శ్రీధర్, శిరీష, శేఖర్, రెడ్డి శేఖర్, సీనియర్ అభిమానులు, గౌరీ శంకర్ థియేటర్ అధినేత, శేఖర్, ఎన్ టీవీ నయాం భాయ్, హెచ్ ఎం టి సురేష్, 10 టీవీ దొడ్డి శేఖర్, పురుషోత్తం, బలరామయ్య, త్యాగరాజు, నరేష్, అలీస్ బాయ్, సాయి, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఇలకు రుణ సవాళ్లు



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం (ఎంఎస్ఎంఇ) రుణ సవాళ్లను ఎదుర్కొంటుందని పిహెచ్‌డి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్ట్రీ (పిహెచ్‌డిసిసిఐ) సెక్రటరీ జనరల్, సిఇఒ రంజిత్ మెహతా పేర్కొన్నారు. ఎస్ఎంఇ మార్కెట్ సెంటిమెంట్ ఇండెక్స్ విడుదల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అందుబాటు రేట్లలో రుణాలు, టెక్నాలజీ, మార్కెట్ అవకాశాల పరంగా సమస్యలు చవి చూస్తున్నాయన్నారు. ఈ అంశాలను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుందని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే మరో విడత వడ్డీ రేట్లను తగ్గించొచ్చని తెలిపారు. సమీప కాలంలోనే రేట్ల కోత ఉండొచ్చన్నారు. జూన్ 4 నుంచి 6 మధ్య జరగనున్న ఆర్‌బిఐ ద్వైమాసిక పరపతి సమీక్షా జరగనుంది. ఇందులో మరోమారు వడ్డీ రేట్ల తగ్గుదలపై ఆశలు, అంచనాలు పెరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేళ్ల కనిష్టానికి పడిపోయింది. సాధారణంగా అల్ప స్థాయిలో ద్రవ్యోల్బణం, తక్కువ వడ్డీ రేట్లు జిడిపి వృద్ధికి మద్దతును అందిస్తాయి. దీంతో ప్రజల వద్ద ఆదాయాలు పెరగడంతో కొనుగోళ్లకు మద్దతు లభించనుంది. ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్‌బిఐ వడ్డీ రేట్లలో మార్పులు చేస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం చొప్పున మొత్తం అర శాతం తగ్గించింది. ఫలితంగా ఎట్టకేలకు రెపో రేటు 6 శాతానికి దిగివచ్చింది. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినందున రిజర్వు బ్యాంక్ వడ్డీ రేట్లను భారీగా తగ్గించడానికి వీలుందని ఎస్‌బిఐ రీసెర్చ్ ఇటీవల పేర్కొంది. ఇదే పరిస్థితి కొనసాగితే వడ్డీ రేట్లను 125 బేసిస్ పాయింట్లు (1.25 శాతం) తగ్గించడానికి వీలుందని పేర్కొంది. జూన్–ఆగస్టు సమయంలో 75 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్ల తగ్గింపును అంచనా వేసింది. ద్వితీయార్థంలో మరో 50 బేసిస్ పాయింట్లు తగ్గించడానికి వీలుందని పేర్కొంది.

# ఢిల్లీ క్యాపిటల్స్ అత్యంత చెత్త రికార్డు..
# ఐపీఎల్ చరిత్రలోనే తొలిసారి ఇలా

## స్పోర్ట్స్

ఐపీఎల్–2025 ఆరంభంలో అదరగొట్టిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు నిరాశే మిగిలింది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిపోయింది. తద్వారా టాప్–4 నుంచి అధికారికంగా నిష్క్రమించగా.. ముంబై ప్లే ఆఫ్స్‌నకు అర్హత సాధించింది. గుజరాత్ టైటాన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్‌తో పాటు ముంబై టైటిల్ పోరులో నిలిచింది. మరోవైపు.. ముంబై చేతిలో ఓడిపోయిన ఢిల్లీ అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఐపీఎల్ సీజన్‌లో తొలి నాలుగు మ్యాచ్‌లలో గెలిచి కూడా.. ప్లే ఆఫ్స్ చేరని ఏకైక జట్టుగా నిలిచింది.



**వరుసగా నాలుగు విజయాలు**

కాగా ఐపీఎల్–2025లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్ పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. అతడి సారథ్యంలో తొలుత లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడ్డ ఢిల్లీ.. ఒక వికెట్ తేడాతో గెలుపొందింది. మరుసటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఏడు వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఆ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్‌ను ఢీకొట్టిన అక్షర్ సేన.. చెపాక్‌లో సీఎస్‌కేను 25 పరుగుల తేడాతో ఓడించింది. అనంతరం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టును తమ సొంత మైదానం చిన్నస్వామి స్టేడియంలో ఆరు వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఇలా సీజన్‌లోని తొలి నాలుగు మ్యాచ్‌లలో గెలుపొందిన ఢిల్లీ.. ఆ తర్వాత అదే జోరును కనబరచలేకపోయింది.

**ముంబై చేతిలో అపుడూ ఓడిన ఢిల్లీ**

ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిన(ఏప్రిల్ 13) ఢిల్లీ సీజన్‌లో తొలి పరాజయం చవిచూసింది. అయితే, మరుసటి మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్‌తో తలపడ్డ ఢిల్లీ అదృష్టవశాత్తూ సూపర్ ఓవర్లో గెలుపొందింది. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిన అక్షర్ సేన.. అనంతరం లక్నో సూపర్ జెయింట్స్‌పై సీజన్‌లో రెండో విజయం సాధించింది. అయితే, ఆర్సీబీ మాత్రం ప్రతీకారం తీర్చుకుని ఢిల్లీలోనే ఢిల్లీ జట్టును ఓడించింది. అనంతరం కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలోనూ అక్షర్ సేన ఓడిపోయింది. ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగాల్సిన మ్యాచ్ వర్షం వల్ల రద్దు కావడంతో గట్టెక్కింది. అనంతరం పంజాబ్ కింగ్స్‌తో ఢిల్లీ మ్యాచ్ సాంకేతిక కారణాల (ఆపరేషన్ సిందూర్) వల్ల ఆగిపోయింది. ఆ తర్వాత గుజరాత్‌ను ఢీకొట్టిన ఢిల్లీ పది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడింది. తాజాగా ముంబై ఇండియన్స్ చేతిలో మరోసారి ఓటమిని చవిచూసింది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో వాంఖడే వేదికగా ఢిల్లీ జట్టు.. హార్దిక్ సేనతో తలపడింది.

**సూర్య, నమన్ ధనాధన్**

టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న ఢిల్లీ ముంబైని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఈ క్రమంలో ఆతిథ్య జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 180 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (73 నాటౌట్), నమన్ ధీర్ (24 నాటౌట్) రాణించారు. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్ రెండు వికెట్లు కూల్చగా.. దుష్మంత చమీర, ముస్తాఫిజుర్ రహ్మాన్, కుల్దీప్ యాదవ్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

**లక్ష్య ఛేదనలో ఢిల్లీ విలవిల**

ఇక లక్ష్య ఛేదనలో ఢిల్లీ చేతులెత్తేసింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (11), తాత్కాలిక కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ (6).. వన్‌డౌన్ బ్యాటర్ అభిషేక్ పోరెల్(6) దారుణంగా విఫలమయ్యారు. సమీర్ రిజ్వీ (39), విప్రాజ్ నిగమ్ (20) కాసేపు పోరాడినా ఫలితం లేకుండా పోయింది. మిగతా వారంతా మూకుమ్మడిగా విఫలం కావడంతో 18.2 ఓవర్లలో కేవలం 121 పరుగులు మాత్రమే చేసి ఢిల్లీ ఆలౌట్ అయింది. దీంతో ముంబై చేతిలో 59 పరుగుల తేడాతో ఓడిపోయి.. టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇలా ఐపీఎల్ సీజన్ ఆరంభంలో వరుసగా తొలి నాలుగు మ్యాచ్‌లు గెలిచినప్పటికీ.. ప్లే ఆఫ్స్ చేరకుండా ఇంటిబాట పట్టిన తొలి జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ అపవాదును మూటగట్టుకుంది. కాగా లీగ్‌లో తమ చివరి మ్యాచ్‌లో ఢిల్లీ పంజాబ్‌తో తలపడనుంది.

## మేం బాగానే ఆడాం.. కానీ!: డుప్లెసిస్



ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 18వ సీజన్‌లో భాగంగా బుధవారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో దిల్లీ క్యాపిటల్స్ 59 పరుగుల తేడాతో ఓడిపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. 181 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన దిల్లీ క్యాపిటల్స్ 18.2 ఓవర్లకు 121 రన్స్‌కు ఆలౌట్ అయింది. అక్షర్ పటేల్ గైర్హాజరీలో దిల్లీ కెప్టెన్‌గా వ్యవహరించిన ఫాఫ్ డుప్లెసెస్ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. తమ జట్టు సభ్యులు బాగానే బౌలింగ్, ఫీల్డింగ్ చేశారన్నాడు. కానీ చివరి ఓవర్లలో ఎక్కువ పరుగులు ఇచ్చారన్నాడు. 'మేం ఈరోజు చాలా చక్కగా ఫీల్డింగ్ చేశాం. బౌలర్లు కూడా కట్టుదిట్టంగా బంతులేశారు. బౌలింగ్ పిచ్ కావడం వల్ల, బౌలర్లకూ కలిసి వచ్చింది. కానీ ముంబయి ఇండియన్స్‌కు స్ట్రాంగ్ బ్యాటింగ్ లైనప్ ఉంది. అయినప్పటికీ మేం వారిని బాగానే కట్టడి చేశాం అనుకుంటున్నా. కానీ చివరి రెండు ఓవర్లలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వారు ఆ రెండు ఓవర్లలో దాదాపు 50 పరుగులు పిండుకున్నారు. మేం 17, 18 ఓవర్ల వరకు చేసిన కష్టమంతా చివరి ఓవర్లలో వృథా అయింది' అని ఫాఫ్ డుప్లెసిస్ అభిప్రాయం వ్యక్తంచేశాడు. ఈ మ్యాచ్‌లో నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 39 పరుగులు చేసిన సమీర్ రిజ్వీని డుప్లెసిస్ మెచ్చుకున్నాడు. 'రిజ్వీ ఈ రోజు చక్కటి ఆటతీరును ప్రదర్శించాడు. అతడిలో ప్రతిభ దాగుంది. ముంబయి ఇండియన్స్‌లాంటి శక్తిమంతమైన టీమ్ మీద ఆడేటప్పుడు ఎప్పుడూ బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించాలి. కానీ దురదృష్టవశాత్తూ మేం చివర్లో తేలిపోయాం. ఇలాంటి పిచ్‌ల మీద బ్యాటింగ్ చేసేటప్పుడు మంచి ఆరంభాలు దక్కేలా చూసుకోవాలి.

## ఇంగ్లండ్ టూర్‌కు భారత జట్టు ప్రకటన..
## కెప్టెన్‌గా ఆయుశ్, వైభవ్ సూర్యవంశీకి చోటు



ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే అండర్–19 జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి జూనియర్ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. ఐదు వన్డే, రెండు మల్టీ– డే మ్యాచ్‌లు ఆడేందుకు సెలక్టర్లు పదహారు మందితో కూడిన జట్టును ఎంపిక చేశారు. జూన్ 24– జూలై 23 వరకు సుదీర్ఘకాలం పాటు భారత జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా తొలుత 50 ఓవర్ల ఫార్మాట్లో వార్మప్ మ్యాచ్ జరుగనుంది. అనంతరం ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అనంతరం ఇరుజట్ల మధ్య రెండు మల్టీ–డే మ్యాచ్‌లు జరుగుతాయి.

కెప్టెన్‌గా ఆయుశ్, వైభవ్ సూర్యవంశీకి చోటు

ఇక ఇంగ్లండ్ టూర్‌కు వెళ్లే భారత యువ జట్టుకు ముంబై ఆటగాడు, చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం ఆయుశ్ మాత్రే కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అతడికి డిప్యూటీగా అభిజ్ఞాన్ కుందును సెలక్ట్ చేశారు. అదే విధంగా.. ఐపీఎల్–2025లో దుమ్మురేపిన రాజస్తాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీకి కూడా ఈ జట్టులో చోటు దక్కింది. ఈ నేపథ్యంలో అందరి దృష్టి ఆయుశ్, వైభవ్‌ల ఆట తీరుపైనే ఉండనుంది. పొట్టి క్రికెట్‌లో అదరగొట్టిన ఈ ఇద్దరు యంగ్ స్టార్లు.. యాభై ఓవర్లు, రెడ్ బాల్ క్రికెట్‌లో యూకేలో ఎలా రాణిస్తారనేది ఆసక్తికరంగా మారింది. కాగా ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన పద్నాలుగేళ్ల వైభవ్ సూర్యవంశీ.. మొత్తంగా ఏడు మ్యాచ్‌లు ఆడి 252 పరుగులు సాధించాడు. మరోవైపు.. ఆయుశ్ మాత్రే చెన్నై తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగి.. ఆరు మ్యాచ్‌లు ఆడి 206 పరుగులు పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఐపీఎల్–2025లో తమదైన ముద్ర వేయగలిగారు.

**ఇంగ్లండ్ పర్యటనకు భారత అండర్–19 పురుషుల జట్టు**

ఆయుష్ మాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్‌సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), హర్‌వన్ష్ సింగ్ (వికెట్ కీపర్), ఆర్.ఎస్. అంబరీష్, కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘువేంద్ర, మొహ్మద్ ఇనాన్, ఆదిత్య రానా, అన్మోల్‌జీత్ సింగ్. స్టాండ్ బై ప్లేయర్లు: నమన్ పుష్కక్, డి. దీపేశ్, వేదాంత్ త్రివేది, వికల్ప్ తివారి, అలంకృత్ రాపోలే (వికెట్ కీపర్).